## మంత్రి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి జువ్వాడి నర్సింగరావు ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి): ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వర వరప్రసాద్ కలిసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ఏనుగు మనోహర్



కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు నాగేశ్వర వరప్రసాద్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం వారిని ఆసుపత్రిలో కలిసి పరామర్శించిన భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి.

# ప్రతి రోజు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం...

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



జగిత్యాల జూన్ 21(వుదయం ప్రతినిధి) ప్రతి రోజు యోగా సాధన తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అయ్యుష్ జిల్లా స్పోర్ట్స్ ఆథారిటి ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా తీసుకొంటున్న ఆహారం తో చిన్న వయస్సులోనే రోగాల భారిన పడుతున్నారన్నారు పాతకాలంలో యాభై ఏండ్లు దాటినా ఎటువంటి వ్యాధులు లేకుండా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించారన్నారు నేటి పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ముప్పై ఇదేండ్లకే షుగర్ బిపి ల భారిన పడుతున్నారన్నారు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలంటే మన జీవితంలో ప్రతి రోజు యోగా ను చేర్చాలన్నారు అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం తోపాటు శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని కలెక్టర్ సూచించారు ఈకార్యక్రమంలో ఆర్డివో మధుసూదన్ తోపాటు జిల్లా స్థాయి అధికారులు ఇతర ఉద్యోగులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు...

**- స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్...**



కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైజింగ్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ సూచనలతో శనివారం స్థానిక మున్సిపల్ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయంలో వీధి ఆహార ఉత్సవం నిర్వహించారు ఇందులో మెప్మా ఆర్పీలు మహిళా సంఘాల సభ్యులు తయారు చేసినటువంటి తినుబండారాలు ఇతర పదార్థాలను స్టాల్స్ లేని ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు పలు వార్డులలో తడి చెత్త పొడి చెత్త హానికార చెత్త ప్లాస్టిక్ నిషేధం గురించి మహిళా సంఘాల సభ్యులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అశోక్ మెప్మా టిఎంసి శ్రీరామ్ గౌడ్ సిఓ లు మెప్మా సిబ్బంది ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ వార్డ్ ఆఫీసర్ మహమూద్ పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నరేష్ రెడ్డి



కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) షెడ్యూల్ కులాల అభివృద్ధి గిరిజన సంక్షేమ మైనార్టీ సంక్షేమ వికలాంగుల వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ ల సాధికారిక శాఖ మంత్రి గా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి నరేష్ రెడ్డితో పాటు భీమారం గ్రామ శాఖ అధ్యక్షులు బక్కూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సంస్థ వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తుల ఆగస్టు 14 వరకు పూర్తి చేయాలి...

**- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



మెట్ పల్లి జూన్ 21 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సందర్శించారు తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తు లను ఆగస్టు నెల 14 వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో ప్రసాద్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## లిటిల్ జీనియస్ హై స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం...



కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) స్థానిక లిటిల్ జీనియస్ హైస్కూల్ లో జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా కార్యక్రమాలను నిర్వహించారు ప్రముఖ యోగా మాస్టర్ బాడె సుధాకర్ శిక్షణలో పిల్లలంతా చక్కగా యోగాసనాలు వేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ మన దేశంలో పుట్టిన ఈ యోగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది యోగ వలన శరీర రుగ్మతలు అలసత్వం సోమరితనం పోయి ఆరోగ్యంగా వుంటారని అందరూ ప్రతీరోజూ యోగా చేయడం విధిగా అలవర్చుకోవాలని సూచించారు పాఠశాల అడ్వైజర్ కటుకం శంకర్ మాట్లాడుతూ మితాహారం యోగ క్రమ శిక్షణ మంచి జీవితాన్ని ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తో పాటు హైస్కూల్ ప్రిన్సిపాల్ కలకుంట్ల రాధాకృష్ణ డైరెక్టర్ కొత్త రాజు ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేక్ మంత్రి గా శనివారం సచివాలయంలో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు వేడుకలు...



కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పట్టణ పిబి గార్డెన్స్ లో శనివారం వీడ్కోలు వేడుకలను నిర్వహించారు దీనిలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉండాలని సూచించారు విద్యార్థులు కంప్యూటర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషిన్ లెర్నింగ్లలో మంచి ప్రతిభ కనబరిస్తే భవిష్యత్తు విద్యార్థులదేనని మార్గ నిర్దేశం చేశారు కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ మాట్లాడుతూ విద్యార్థులకు కోరుట్ల నియోజకవర్గంలో నాణ్యమైన డిగ్రీ విద్య అందించే ఏకైక డిగ్రీ కళాశాల అరుణోదయ డిగ్రీ కళాశాల అని తెలిపారు మారుమూల పట్టణ ప్రాంతాలలో ఎస్ ఎస్ సీ ఇంటర్మీడియట్ పూర్తి చేసినటువంటి విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ స్కిల్ ప్లస్ ప్రోగ్రాం ద్వారా కళాశాలలో అందించడం జరిగింది ట్రైనింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు కళాశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ కల్చరల్ ఆక్టివిటీస్ లలో గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈకార్యక్రమంలో కేరళ స్కూల్ కరస్పాండెంట్ భారీ బట్టు హరికృష్ణ కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ ప్రిన్సిపల్ పోతని నవీన్ కుమార్ అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి మంజూరు...

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.6348/CMRF-LOC/2025, Dated:21-06-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:19-06-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Gugulothu Kanthi, W/O Raju, H.No 6-13 , Potharam, JAGITAL to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**2,50,000 (Rupees Two Lakh Fifty Thousand Only)** to undergo Fulminant IIH.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment and thereafter furnish the bills for reimbursment of actual expenditure or above assured amount, whichever is less.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP

Copy to:
Gugulothu Kanthi,
W/O Raju,
H.No 6-13 , Potharam, JAGITAL

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన గుగులోత్ కాంతి కి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చులు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## పైడిమడుగు పాఠశాలకు కలర్ ప్రింటర్ బహూకరణ...




కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిమడుగు కు రోటరీ క్లబ్ ఆఫ్ బొంబాయి నార్త్ వెల్ఫేర్ సెంటర్ ద్వారా 25 వేల రూపాయల విలువ గల కలర్ ప్రింటర్ ను అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల పూర్వ విద్యార్థులు ఆడెపు శివ రాములు ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కు అందజేశారు గతంలో కూడా పాఠశాల అభివృద్ధికి ఎన్నో రకాల సేవలను అందించి పాఠశాల అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్న ఆడెపు శివరాములు కు ఈ సందర్భంగా పాఠశాల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఆప్కో చైర్మన్ కాసోజి లక్ష్మి విద్యార్థులు వీడిసి చైర్మన్ ఆడపు గణేష్ ఎక్స్ ఎంపిటిసి పంచాయతీ సెక్రెటరీ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు...

**- కేక్ కట్ చేసి సంబరాలు చేపట్టిన మండల కాంగ్రెస్ నేతలు...**



కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృష్ణారావు పాటు పడుతున్నారన్నారు అదే విధంగా కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ పలు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరమాండ్ల సత్యనారాయణ గౌడ్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సురేష్ గౌడ్ ఎఎంసి వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు రాకేష్ రెడ్డి నవీన్ రెడ్డి జనార్ధన్ సర్కెళ్ళ నరేష్ మార్కెట్ డైరెక్టర్ దోడ బాపురెడ్డి ఎండీ అయ్యుబ్ వెంకన్న మహేష్ అశోక్ సైదు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాల కల ఎమ్మెల్యేతో సహకారం. ఎమ్మెల్యే దొంతి సహాయ సహకారంతో దబీర్ పేట గ్రామానికి బస్సు సౌకర్యం.

హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు పార్టీ నాయకులు విద్యార్థులు.




ఖానాపురం జూన్ 21 (వుదయం ప్రతినిధి): మండలంలోని దబీరిపేట గ్రామానికి గత ఐదు సంవత్సరాల కళ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల గ్రామస్తుల అభ్యర్థన మేరకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ బస్సు రోజుకు రెండు ట్రిప్పులు ఉదయం సాయంత్రం గ్రామానికి శనివారం నుండి బస్సు రావడం ప్రారంభమైనట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు భాషబోయిన రవి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామం తరపున కాంగ్రెస్ పార్టీ తరపున విద్యార్థుల తరఫున ఎమ్మెల్యే దొంతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామానికి 5 సంవత్సరాల కల నెరవేరడంతో గ్రామస్తులు బస్సు గ్రామానికి రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అన్నమనేని దేవేందర్ రావు, కార్యదర్శి దామెర కొమ్మలు, సలహాకార్యదర్శి పోల మధుకర్, నాయకులు బానోతు విజ్జు, దామెర రాజు, గాదం కార్తీక్, గాదం ఈశ్వరయ్య, బానోత్ నంద, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంపై విద్యార్థినిలకు అవగాహన సదస్సు.

శ్రీ శిశు సంక్షేమ జిల్లా కోఆర్డినేటర్ పావని.



ఖానాపురం జూన్ 21 వుదయం ప్రతినిధి విద్యార్థినీలను చదివిద్దాం విద్యార్థినిలను కాపాడుదాం బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై హైస్కూల్ విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు శ్రీ శిశు సంక్షేమ జిల్లా కోఆర్డినేటర్ పావని, హర్షిత తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లోని జిపి ప్రత్యేక అధికారి తహసిల్దార్ నంగునూరి రమేష్ ఆధ్వర్యంలో బాలసభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థినిలకు బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై శ్రీ శిశు సంక్షేమ జిల్లా కోఆర్డినేటర్స్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నాయుడు, జిపి కార్యదర్శి సట్ల సుప్రజ, అంగన్వాడీ టీచర్లు ఇందిరా, హైమావతి, సుజాత, ఏఎన్ఎం రాగం సునీత, ఆశా కార్యకర్త సునీత విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, జూన్ 21,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 2వ డివిజన్ పరిధిలో సీసీ రోడ్, విధి దీపాలు పలు అభివృద్ధి లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమస్యలపై స్పందించి మున్సిపల్ కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్, విధి దీపాలు, పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేసారు. అనంతరం కాలనీ వాసులు హన్మంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర మహిళ జనరల్ సెక్రటరీ రఫియా బేగమ్, డివిజన్ అధ్యక్షులు వీరబాబు, కొలన్ జీవన్ రెడ్డి, అంబారెడ్డి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.


## అయిజలో నూతన మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలి

-వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ చైర్మెన్ కోదండ రెడ్డిని కలిసిన
-ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్



అలంపూర్ జూన్ 21 (వుదయం విలేకరి) నకిలీ పత్తి విత్తనాల సమస్య కి పరిష్కారం,విత్తన శుద్ధి తదితర అంశాలపై వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ చైర్మెన్ కోదండ రెడ్డి ని ఏఐసిసి .కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్ కలిశారు. తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మెన్ కోదండరెడ్డి ని కలిసి అలంపూర్ నియోజక వర్గం లో రైతులు అత్యధికంగా ఉండటం వల్ల అలంపూర్ మార్కెట్ యార్డు సరిపోవడం లేదు అని అయిజ కి కొత్తగా మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ కోరారు. ఈ సమావేశం లో సంపత్ కుమార్ వెంట గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నీలి శ్రీనివాస్,వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దిలేటి( మాజీ జెడ్పీటీసీ ), యం జి. యువరాజు తదితరులు ఉన్నారు.

## పోలీస్ కంట్రోల్ రూమ్ సి సి కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ, జూన్ 21(వుదయం ) నేరాలు పసిగట్టడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో 27.50, లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 73 సీసీ కెమెరాలు పోలీస్ కంట్రోల్ రూమ్ ప్రారంభించి మాట్లాడారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం,చేసుకొని శాంతి భద్రతలను పరి రక్షించాలన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. సీసీ కెమెరా ఏర్పాటు పై విస్తృత వగాహనకల్పించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు పూర్తిసహాయ, సహకారాలు ఉంటాయన్నారు. అనంతరం ఎస్పీ నరసింహ మాట్లాడుతూ, నేరస్తులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు చాలా దోహద పడతాయన్నారు. రాత్రి సమయంలో , దొంగతనాలు, అల్లరి ముఖ దౌర్జన్యాలు అన్ని అరికట్ట బడతాయి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సీఐ రజిత రెడ్డి, టౌన్ సిఐ శివశంకర్, చుట్టుపక్క స్టేషన్ ఎస్ ఐ లు, మాజీ సర్పంచి ఎర్నేని బాబు , లక్ష్మీనారాయణ రెడ్డి,డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు



వెల్దండ జూన్ 21 (వు దయం ప్రతినిధి) అర్హులైన వారందరికీ ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర ఇండ్లు మంజూరు చేస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నియోజకవర్గంలో పెద్ద మొత్తంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు దుబ్బ తండ శ్రీను నాయక్ పేర్కొన్నారు శనివారం మండల మండల పరిధిలోని పోచమ్మ గడ్డ గ్రామ పంచాయతీ దుబ్బ తండ లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు కార్యక్రమంలో కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నవనీత, దేశ నాయక్, కిషన్ నాయక్, శంకర్ నాయక్, బుజ్జన్న తదితరులు ఉన్నారు

## మోత్కూర్ మండల సిపిఐ కార్యదర్శిగా అన్నెపు వెంకట్ సహాయ కార్యదర్శిగా పుల్కరం మల్లేష్



యాదాద్రి భువనగిరి/జూన్ 21 వుదయం పతినిధి - మోత్కూర్ మండల 14వ మహాసభ శుక్రవారం రోజున కేఆర్ భవన్ లో జరిగినది ఈ మండల మహాసభలో మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ తో పాటు సహాయ కార్యదర్శి పుల్కారం మల్లేష్ తో 15 మంది కౌన్సిల్ సభ్యులు ఏడు మంది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు జిల్లా సహా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికటి లక్ష్మీ నరసయ్య జిల్లా గీత పనివారాల సంఘం అధ్యక్షులు చాపల అంజయ్య గొలుసుల యాదగిరి తాడూరు లక్ష్మీ నరసయ్య చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు పోచం కన్నయ్య ఏఐటిసం మండల అధ్యక్షులు జంగ నరసయ్య తొంట తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ



జన్నారం,జూన్ 21(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని బాదంపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సీఐ పులిశెట్టి మహేష్ సౌండ్ సిస్టం బహుకరించారు. అదే గ్రామానికి చెందిన మహేష్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సీఐ గా పనిచేస్తున్నాడు. కాగా పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాల కోసం విద్యార్థుల అవసరాలకై శనివారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.రాజేశ్వరి కి సౌండ్ సిస్టం ను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మహేష్ కు పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సీఐ మహేష్ కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు రజిత,త్రీ సంధ్య,సూర్యప్రకాష్ లు ఉన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ కి నివాళులర్పించిన

ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి



గద్వాల జూన్ 21 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి శనివారం తెలంగాణ సిద్ధాంతకర్త పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీది నడుమ జీవితమంతా తెలంగాణది ఈ నినాదాన్ని నమ్మి ఆచరించిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని కొనియాడారు. 1969 లో తెలంగాణ పోరాటంలో పాల్గొనటమే కాకుండా తన 50 ఏండ్ల పోరాటకాలంలో మూడుదశల తెలంగాణా పోరాటాలకు ప్రత్యక్ష సాక్షి జయశంకర్ నిలిచారు. తెలంగాణా ఆవశ్యకత గురించి తెలంగాణాలోనే కాకుండా దేశ విదేశాల్లో సైతం ఎన్నో అద్భుత ప్రసంగాలు చేసి ఉద్యమానికి ఊపిరిలూదిన శక్తి జయశంకర్ సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం కార్యాచరణకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జూన్ 21(వుదయం ప్రతినిధి) వన మహోత్సవం 2025 కార్యక్రమానికి ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో వన మహోత్సవ ఏర్పాట్లుపై అటవీ, డిఆర్డీఓ, వ్యవసాయ, ఉద్యాన, మున్సిపల్, పోలీస్, కెటిపిపి, సింగరేణి తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వన మహోత్సవంలో 28.77 లక్షల మొక్కలు నాటేందుకు శాఖలకు, పరిశ్రమలకు లక్ష్యాన్ని కేటాయించామని లక్ష్య సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. మండలాల వారీగా నర్సరీలలో అందుబాటులో ఉన్న మొక్కలను అధికారులు పరిశీలన జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. మొక్కల కొరత లేకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని, సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు నర్సరీల స్థితిగతులను పరిశీలించి అవసరమైన మొక్కల సరఫరా కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో ఈ వన మహోత్సవాన్ని ఉత్సాహభరితంగా, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా విజయవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఖాళీ స్థలాలు గుర్తించి మొక్కలు నాటాలని తెలిపారు. చనిపోయిన మొక్కల స్థానంలో తిరిగి మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటిలో మొక్కలు నాటేందుకు మొక్కలు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. మొక్కలు లెక్కలు పక్కాగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి నవీన్ రెడ్డి, డిఆర్డీఓ బాల కృష్ణ, వ్యవసాయ అధికారి వీరు నాయక్, ఉద్యాన వన శాకాధికారి సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## యోగా ద్వారా శరీరము, మనసు, ఆత్మ ఏకమవుతాయి.!



భీమదేవరపల్లి, జూన్ 21(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా పీవీ రంగారావు తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల వంగర గ్రామం, భీమదేవరపల్లి మండలం హనుమకొండ జిల్లా యందు యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుల్తానా, వంగర సబ్ ఇన్స్పెక్టర్ దివ్య పిఈటి జి. కృష్ణవేణి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుల్తానా మాట్లాడుతూ యోగా ద్వారా శరీరము, మనసు, ఆత్మ ఏకమై మనలో పాజిటివిటీని పెంపొందిస్తుందని, నెగిటివిటీ ని దూరం చేస్తుందన్నారు. యోగా ద్వారా మంచి ఆలోచనా దృక్పథం ఏర్పడుతుందన్నారు. యోగా శిక్షణ కేంద్రాల సమాచారం ద్వారా యోగా నేర్చుకోవాలి అనుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. యోగా సాధన చేయడం ద్వారా శరీరం వింటుందన్నారు. యోగా చేయకపోతే శరీరం చెప్పినట్టు వినాల్సి వస్తుందన్నారు. వంగర సబ్ ఇన్స్పెక్టర్ దివ్య మాట్లాడుతూ మనల్ని మనం కాపాడుకోవడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మన పూర్వీకులు మన శరీరంలోని ప్రతి అవయవాన్ని కదిలించి, ప్రసరణను మెరుగుపరిచే అద్భుతమైన యోగాను మనకు అందించారని పేర్కొన్నారు. అనంతరం పిఈటి జి. కృష్ణవేణి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ కనబరచాలని పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ యోగా, వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు.

## అత్యవసర వైద్య సేవలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జూన్ 21(వుదయం ప్రతినిధి) అత్యవసర వైద్య సేవలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయంలో వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, డీఆర్‌డీఓ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ, వ్యాధులు ప్రబలితే అత్యవసర వైద్య సేవలు అందించుట, డ్రై డే అమలు, డిప్యూటేషన్లు అనుమతి లేకుండా చేయొద్దని, వ్యక్తిగత పరిశుభ్రత, విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, డయేరియా వంటి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలకు అత్యవసర వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. గత 2 సంవత్సరాల డేటా ఆధారంగా వ్యాధులు ప్రబలిన హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో వైద్య క్యాంపులు నిర్వహించి వ్యాధులు నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ర్యాపిడ్ టెస్టు లు నిర్వహిస్తూ తక్షణ వైద్య అత్యవసర వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ నీటి నిల్వలలో దోమల వ్యాప్తిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రామ, వార్డులలో మురుగునీరు నిల్వలు లేకుండా పరిశుభ్రం చేయాలని పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. తన అనుమతి లేకుండా సిబ్బందికి డిప్యూటేషన్లు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. మహిళా సమాఖ్యల సమావేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. టిబి విముక్త్ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డా మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షణ డా నవీన్ కుమార్, డిపిఓ వీరభద్రయ్య, డిఆర్డీఓ బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యోగాసనాలు వేసిన అటవీ అధికారులు



జన్నారం, జూన్ 21(వుదయం విలేఖరి) అటవీశాఖ అధికారులు యోగా డేను ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జన్నారం పట్టణంలోని స్థానిక టీడీసీ సెంటర్ లో యోగ ఇన్స్ట్రక్టర్ సత్యం, మెడిటేషన్ ఇన్స్ట్రక్టర్ గీత ఆధ్వర్యంలో జన్నారం ఇన్చార్జి రేంజ్ అధికారి సుష్మారావు, ఇంధనపల్లి రేంజ్ అధికారి కారం శ్రీనివాస్,అటవీ సిబ్బంది యోగాసనాలు వేసి యోగా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా అటవీ రేంజ్ అధికారులు మాట్లాడుతూ యోగాతో ఏకాగ్రత, శారీరక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# వ్యవసాయ అధికారులు రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జూన్ 21(వుదయం ప్రతినిధి) సాగు పెట్టుబడికి ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు జమపై శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారి వీరు నాయక్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యాన, డిఆర్డీఓలతో పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణ, ఎరువులు, విత్తనాలు అందుబాటు, పామాయిల్ సాగు పెంపు, రైతుభరోసా నిధులు జమ వివరాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్నందున క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. సాగుకు నిధుల కొరత రాకుండా ప్రభుత్వం రైతు బరోసా నిధులు మంజూరు చేస్తున్నందున రైతులకు పెట్టుబడులకు ఇబ్బంది లేదని సూచించారు. మనం చేయాల్సిందల్లా రైతులకు సకాలంలో సాగు మెలకువలు, దిగుబడి పంటలు, మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలు సాగు, పంటల మార్పిడి, పప్పు ధాన్యాల పంటల సాగు, భూ సారం కోల్పోకుండా సేంద్రియ ఎరువుల వినియోగం, భూ సారాన్ని బట్టి పంటల సాగు తదితర అంశాలపై రైతులను సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని 12 మండలాల పరిధిలోని 1,12,740 మంది రైతులకు 127 కోట్ల 18 పక్షల 31 వేల 253 రూపాయలు రైతు భరోసా నిధులు నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ జరిగినట్లు తెలిపారు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందు నిధులు జమ కావడంతో అన్నదాతలు విత్తనాలు, ఎరువులు కొనుగోలుతో పాటు ఇతర సాగు అవసరాలకు వినియోగించడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ నిధులను ఇతర అవసరాలకు వినియోగించకుండా సాగుకు మాత్రమే వినియోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. సాగుకు సన్నద్ధం అవుతున్న రైతులకు పంటల సాగు, పంట మార్పిడి చేపట్టుట, మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల సాగు, నేల సాంద్రతను బట్టి పంటల సాగుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ టీములు విత్తన, ఎరువుల దుకాణాలను విస్తృతంగా తనిఖీలు చేయాలని, నకిలీ విత్తనాలు విక్రయాలు చేస్తే ఉపేక్షించకుండా తక్షణమే పిడి చట్టం ద్వారా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత రావొద్దని అన్ని వేళల్లో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. జిల్లాలో పామాయిల్ సాగును పెంచడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని, పామాయిల్ సాగుకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉద్యాన, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్, ఉద్యాన వనశాకాధికారి సునీల్ కుమార్, డిఆర్డీఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా పై అవగాహన సదస్సులు నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్, జూన్ 21(వుదయం జిల్లా ప్రతినిధి) : డయేరియా పై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలనీ వరంగల్ జిల్లా కలెక్టర్ అధికారులకు చెప్పారు. వరంగల్ జిల్లా కలెక్టర్ మీటింగ్ హాల్లో నేడు స్టాప్ ద డయేరియా కార్యక్రమంపై వరంగల్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖలతో సమన్వయ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఈ కార్యక్రమము ఈనెల 16 నుండి 31 వరకు జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాలల్లో కూడా డయేరియా పై అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వైద్య ఆరోగ్య సేవలు వినియోగించుకొని డయేరియా వ్యాధికి గురికాకుండా ఉండాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో 78840 ఐదు సంవత్సరాల లోపు మంది పిల్లలు ఉన్నారు కాబట్టి ప్రతి శిశువుకు ఈ క్రింది లక్షణాలు తీవ్రనీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, వాంటింగ్స్, అస్వస్థత, మగతగా ఉండడం, జ్వరము ఉన్నట్లయితే వారికి ఓఆర్ఎస్ ద్రావణంతో పాటు జింక్ టాబ్లెట్లు లేదా సిరప్ ఇస్తామని తెలిపినారు . జిల్లాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు రెండు లక్షలు, జింక్ టాబ్లెట్లు 25000, జింక్ సిరప్ బాటిల్స్ 2350 అందుబాటులో ఉన్నాయని తెలిపినారు. ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది ఓ ఆర్ ఎస్ తయారు చేయు విధానమ, జింకు తీసుకునే విధానమును గృహ సందర్శనకు వెళ్ళినప్పుడు తెలియజేస్తున్నారని తెలిపినారు. ప్రజలకు నిరంతరము ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించినారు. సాధారణంగా వర్షాకాలంలో కలుషితమైన నీరు కలుషితమైన ఆహారము వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం వలన ఈగల వలన ఈ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపినారు పై లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు వివిధ శాఖలు వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయపరచుకొని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సేవలందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎండిహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మున్సిపాలిటీ ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, వర్ధన్నపేట మున్సిపాలిటీ కమిషనర్ సుధీర్ ,సి డబ్ల్యూ ఓ రాజమణి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి వచ్చిన సుజన్ తేజ, డి ఆర్ డి సూపరింటెండెంట్ భవాని,డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# తుడుందెబ్బ మండల అధ్యక్షుడిగా

**సున్నం శ్రీనివాసరావు**



జూన్ 21 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ దమ్మపేట మండల అధ్యక్షుడిగా సున్నం శ్రీనివాసరావు నియమించబడ్డారు. శనివారం మండల కేంద్రంలోని వాసవి భవన్ లో ఆదివాసి హక్కులు చట్టాలు అమలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు హాజరయ్యారు. ఆయన సమక్షంలో మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సున్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివాసుల హక్కులు చట్టాలు అంతరించిపోతున్న తరుణంలో చట్టాలను హక్కులను కాపాడవలసిన బాధ్యత ఆదివాసులకు ఉందని తెలియజేశారు. ప్రభుత్వ సంబంధిత రెవెన్యూ భూములకు పోడు భూములకు పట్టాలు ఇవ్వని పక్షాన వాటిని సర్వే చేసి భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. రెవెన్యూ ప్రాంతంలో ఉన్నటువంటి రెవెన్యూ భూములను ఆదివాసులకు పంపిణీ చేయాలని కోరారు. దమ్మపేట మండలంలో ఆదివాసులు కాసేపు కూర్చొని మాట్లాడి కనీస సేద తీర్చుటకు ఒక కమ్యూనిటీ హాల్ స్థలం సేకరణ చేయాలని స్థానిక మండల తహసిల్దార్ కోరారు. ఆదివాసి ఉద్యోగులకు సంబంధించి జీవో నెంబర్ 3 కొట్టి వేయటానికి, బట్టి ఆదివాసులకు ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు,మండల ఆదివాసి నాయకులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం.

**-సేవా కార్యక్రమాలు చేపట్టడం లయన్స్ క్లబ్ తోనే సాధ్యం.**
**-లయన్స్ క్లబ్ కు తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది.**
**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు మెట్పల్లి పట్టణ లయన్స్ క్లబ్ 17వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేపట్టారు నూతన అధ్యక్షులు వెల్ముల శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు విచ్చేశారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం లయన్స్ క్లబ్ అభివృద్ధికి సహకరించాలని జువ్వాడి నర్సింగరావు ను కోరగా సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం లయన్స్ క్లబ్ తోనే సాధ్యమన్నారు ఉచిత వైద్య శిబిరాలు పేద విద్యార్థులకు నోటు బుక్స్ పెన్నులు చలికాలంలో నిరాశ్రయులకు చెద్దర్లు పంపిణీ హాస్టల్ విద్యార్థులకు ఫ్యాన్స్ ఇతర సామాగ్రి అందజేయడం ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు లయన్స్ క్లబ్ చేపట్టడం అభినందనీయమన్నారు వారికి తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు లయన్స్ క్లబ్ వివిధ హోదాల నేతలు నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# 75 శాతం సన్న బియ్యం పంపిణీ పూర్తి



జయశంకర్ భూపాలపల్లి జూన్ 21(వుదయం ప్రతినిధి) సన్న బియ్యం పంపిణీ 75 శాతం పూర్తి అయినట్లు అదనపు కలెక్టర్ రెవిన్యూ అశోక్ కుమార్ శనివారం ఒక ప్రకటలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు 3 నెలల రేషన్ ఒకే సారి పంపిణీ చేయాలన్న లక్ష్యం మేరకు జిల్లాలో రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ చేయు ప్రక్రియలో బాగంగా ఇప్పటి వరకు 75 శాతం మంది లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకున్నారని, మిగిలిన లబ్ధిదారులు ఈ నెలాఖరులోగా తీసుకోవాలని, చౌక దుకాణాల్లో స్టాకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ జూన్, జులై, ఆగస్టు మాసాలకు సంబంధించిన రేషన్ సన్న బియాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల ద్వారా ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభించడం జరిగినదని తెలిపారు. జిల్లాలోని 277 రేషన్ షాపుల్లో ఇప్పటి వరకు 6746.616 మెట్రిక్ టన్నులు సన్న బియ్యంను చౌక ధరల దుకాణాల లో అందుబాటులో ఉంచడం ద్వారా మన జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉన్నట్లు తెలిపారు. రేషన్ కార్డు దారులకు ఎలాంటి ఇబ్బందుల కలుగకుండా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరు యోగను నిజ జీవితంలో అలవాటుగా మార్చుకోవాలి

**-జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్**



గద్వాల జూన్ 21 (వుదయం ప్రతినిధి) అంతర్ జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు యోగ కార్యక్రమాలు నిర్వహించారు. యోగ ద్వారా పని ఒత్తిడి నుండి ఉపశమనం కలగడం తో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఆనందమయమైన జీవితానికి ప్రతి ఒక్కరు యోగను నిజ జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో పతాంజలి యోగ వారి సహకారంతో జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి పాల్గొని యోగా చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటూ ఆనందమైన జీవితానికి యోగా ఉపయోగపడుతుందని, వేల సంవత్సరాల నుండి యోగా భారత దేశ సంస్కృతిలో బాగంగా ఉండడం మనకు దక్కిన గొప్ప గౌరవం అని, ప్రపంచ దేశాలు యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని ప్రత్యేక గుర్తింపును ఇచ్చాయని అన్నారు. చేసే పని పై శ్రద్ధ పెరుగుటకు, మనసు ప్రశాంతంగా ఉంచుకొనుటకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని, ఎప్పుడూ పని ఒత్తిడిలో ఉండే వారికి యోగా అంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు యోగాను నిజ జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని అన్నారు. కుటుంబాలకు, చిన్న పిల్లలకు డబ్బును కాకుండా యోగాను అందిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ట్రైనర్స్ పోలీసు అధికారులు, సిబ్బందితో యోగా ఆసనాలు, ధ్యానం, శ్వాస పైన ధ్యాస, సూర్య నమస్కారాలు, ప్రాణాయామము, తదితర ఆసనాలు చేయించడం జరిగిందనీ తెలియజేస్తూ జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జూన్ 26 మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర వ్యాప్తంగా వారం పాటు నిర్వహించునున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ డ్రగ్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, యువతని అటు వైపు వెళ్లకుండా చైతన్యం చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి . ఎస్పీ వై మొగిలయ్య, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏ.ఓ సతీష్ కుమార్, ఎస్బి. ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల్, ఆలంపూర్, శాంతి నగర్ సి ఐ లు టంగుటూరు శ్రీను, రవి బాబు, టాటా బాబు, అర్ ఐ వెంకటేష్, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల, విభాగాల ఎస్సై లు, 280 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం యోగా దినచర్యలో భాగం చేసుకోవాలి.

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్.**



సూర్యాపేట జూన్ 21(వుదయం) ఆరోగ్యవంతమైనా సమాజం కోసం ప్రజలు తమ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరెట్ కార్యాలయ ఆవరణం లోని గార్డెన్ లో నిర్వహించిన 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఎన్నో ఒడిదిదుకుల ఒత్తిడిలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకి యోగా సాధన ఉపశమనంలా ఉంటుందని, ప్రతి రోజు యోగా సాధన ద్వారా ఒత్తిడి దూరమవుతుందని, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని అన్నారు. ప్రజలు మానసిక ఒత్తిడి వల్ల బిపి, షుగర్, థైరాయిడ్, అస్తమా లాంటి ఆనారోగ్య సమస్యలు ఎదురుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు నిత్యం యోగా, ధ్యానం చేయాలనీ సూచించారు. ప్రతి రోజు క్రమం తప్పకుండ యోగా చేయటం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని, రోగ నిరోధక శక్తి పెరిగి అనారోగ్య సమస్యలని ఆదిగమించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ పి చంద్రశేఖర్, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ రామకృష్ణ, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ కుమార్, కరుణాకర్ రెడ్డి,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం.

**-లోక్ అదాలత్ కు కృషి చేసిన పోలీస్ అధికారులను సిబ్బంది.**
**-అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా జడ్జి రత్న పద్మావతి**



జగిత్యాల జూన్ 21 (వుదయం ప్రతినిధి) రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి తేదీ 14 6 2025 శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో 2500 కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులు సిబ్బంది బార్ అసోసియేషన్ వారిని జిల్లా జడ్జి రత్న పద్మావతి అబినందించారు జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా జిల్లా జడ్జి రత్న పద్మావతి మాట్లాడుతూ పోలీస్ అధికారులు బార్ అసోసియేషన్ కోర్టు సిబ్బంది ఎంతో కష్టపడి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు గతంలో ఎప్పుడు లేని విధంగా కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన బార్ అసోసియేషన్ పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందిస్తూ రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో పని చేయాలని అధికారులను కోరారు ఈకార్యక్రమంలో జిల్లా సుపరెంటెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అదనపు జిల్లా జడ్జి ఎస్ నారాయణ సెక్రటరీ లీగల్ సెల్ జగిత్యాల వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ ఇతర న్యాయమూర్తులు బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్యక్షులు జగిత్యాల జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన.

**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల జూన్ 21 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సందర్శించారు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మెరుగైన విద్యను సందర్శించి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ 10వ తరగతి విద్యార్థులతో కూర్చొని విద్య బోధనలను పరిశీలించిన జిల్లా ఉపాధ్యాయులతో మాట్లాడారు పాఠ్యాంశం బోధన (ఐ ఎఫ్ టి) ఇంటర్ యాక్ట్ ప్లాంట్ ప్యానల్ ద్వారా విద్యార్థులకు అందించాలని జిల్లా ఉన్నత పాఠశాల చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య బోధనలు అందించాలని క్రమశిక్షణ నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు తర్వాత కిచెన్ వంటగది సామాగ్రి పప్పు దినుసులు వంట నూనె వంటకు సంబంధించిన సరుకుల నాణ్యత పరిమాణాలతో కూరగాయలు కూడా నాణ్యతగా ఉండాలని విద్యార్థులకు మంచి భోజనం అందించాలని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ డిఇఓ కె రాము ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ ప్రసాద్ ఎంపీడీవో చంద్రశేఖర్ సంబంధిత అధికారులు పాల్గొన్నా

# ఒత్తిడి నుండి ఉపశమనం కోసం యోగా.

**-డి ఎస్ పి శ్రీధర్ రెడ్డి**




కోదాడ టౌన్ జూన్ 21(వుదయం) 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కోదాడ సి సి రెడ్డి స్కూల్ నందు ఏర్పాటుచేసిన యోగా కార్యక్రమంలో కోదాడ రూరల్ సర్కిల్ సిబ్బందితో కలిసి కోదాడ సబ్ డివిజన్ డి ఎస్ పి శ్రీధర్ రెడ్డి పాల్గొని యోగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో ఒత్తిడిని తట్టుకోవటం కోసం యోగా చేయాలని సిబ్బందికి తెలిపారు. మనసును నిచ్చలంగా ఉంచడంలో, మానసిక ఆరోగ్యం కల్పించడంలో యోగా చాలా తోడ్పాటు అవుతుందన్నారు. దృఢమైన సమాజం నిర్మాణంలో పోలీసు భాగం అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సి ఐ రజిత రెడ్డి, కోదాడ రూరల్ సర్కిల్ ఎస్సైలు అనిల్ రెడ్డి, పరమేష్, నవీన్, సందీప్ రెడ్డి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా సార్‌కు నివాళుర్పించిన.

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**



పర్వతగిరి,జూన్ 21 ( వృదయం ప్రతినిధి): ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ. ప్రొఫెసర్ జయశంకర్ సార్, సిద్ధాంత కర్తగా తెలంగాణ ప్రజల గుండెల్లో వేసిన ముద్ర చెరగనిదని,ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సూచనలు, సలహాలు భవిష్యత్ తరకాలకు మార్గదర్శకాలు ,జయశంకర్ సార్ ఆజన్మాంతం బ్రహ్మచారిగా, తెలంగాణ రాష్ట్ర సాధనే ఆశగా, శ్వాసగా జీవించారు. యావజ్జీవితాన్ని తెలంగాణ ఉద్యమానికే ధారపోశారు. జయశంకర్ సార్ ఆశయాలనే ఆదేశిక సూత్రాలుగా,మాజీ సీఎం కెసిఆర్ తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతున్నారు. ఆచార్య జయశంకర్ సార్ తో నాకున్న అనుబంధం కొన్ని దశాబ్దాల నాటిది. జయశంకర్ సార్, నడుస్తున్న తెలంగాణ చారిత్రక గ్రంథంగా ఉండే వారు జయశంకర్ సార్ జీవితం యువతకు ఆదర్శం, స్ఫూర్తి దాయకం అని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

# యోగాసనం తో దేహదారుఢ్య పరిరక్షణ.

**-యోగా మనిషి మానసిక శరీర రుగ్మతలని తొలగిస్తుంది.**
**-విద్యార్థులచే యోగాసానాలు చేయించిన స్కూల్ ప్రిన్సిపాల్.**



వర్ధన్నపేట జూన్ 21( వృదయం ప్రతినిధి ): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ అరబిందో హై స్కూల్ నందు జాతీయ యోగా దినోత్సవం ని పురస్కరించుకొని, స్కూల్ ప్రిన్సిపాల్ విద్యార్థిని విద్యార్థులచే వివిధ రకాల యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,యోగా ఆసనాలు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలని వివరించి ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రుల చేత కుటుంబ సభ్యుల చేత యోగాసనాలు వేయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజిఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వర్ రావు, ప్రిన్సిపల్ దిలీప్ సింగ్, అకాడమిక్ దీన్ వీరన్న, పిఈటి ఖాదర్, పాష ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నస్పూర్ కస్తూర్బాలో యోగా దినోత్సవ వేడుకలు



బెల్లంపల్లి, జూన్21 (వుదయం ప్రతినిధి) 11వ ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించు కొని వన్డే కౌంట్ డౌన్ కార్యక్రమంలో భాగంగా నస్పూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో యోగా దినోత్సవం శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఎస్ ఓ మౌనిక, పిఈటీ తిరుమల మాట్లాడుతూ ప్రపంచ యోగ దినోత్సవం రోజు భారతదేశంలో లక్షల మంది యోగా దినోత్సవం నిర్వహించి రికార్డు సృష్టించారని తెలిపారు. ఈ ఒక్కరోజు కాకుండా ప్రతిరోజు కనీసం 30 నిమిషాలు యోగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్టిలు విద్యార్థులు పాల్గొన్నారు.

# జన్నారంలో ఘనంగా యోగా డే



జన్నారం, జూన్ 21(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలో యోగా డేను పలువురు ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం రోజున యోగా దినోత్సవం పురస్కరించుకొని జన్నారం పట్టణంలోని జ్యోతి గార్డెన్ లో యోగ గురువు ప్రవీణ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ నిత్యం చేయడం వల్ల మనసును శరీరాన్ని అదుపులో ఉంచుకోవచ్చని అనేక మానసిక రుగ్మతల నుండి కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు,జిల్లా నాయకుడు కొంతం శంకరయ్య, మాజీ మండల అధ్యక్షుడు గోలి చందు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన పిఏసిఎస్ చైర్మన్ జూపల్లి భాస్కరరావు



కల్వకుర్తి జూన్ 21 (వు ఉదయం ప్రతినిధి) నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండలం సిరసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో ఇల్లు వ్యాపార సముదాయాలను కోల్పోయిన నిర్వాసితులకు వెల్దండ ఉమ్మడి మండల సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు శనివారం గ్రామాన్ని సందర్శించి వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యంతో పాటు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి కుటుంబాలకు అండగా నిలిచారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి రవితేజ మాజీ సర్పంచ్లు సాయికుమార్ శారద టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**-కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమళ్ళ కృష్ణ**



వెల్దండ జూన్ 21 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీ కి చెందిన నెంట చరణ్ జిత్ కు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 9000/- వేల రూపాయల చెక్కు నూ శనివారం కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశముల కృష్ణ బాధిత కుటుంబ సభ్యులకూ అందజేశారు ఈ కార్యక్రమం లో పాల్గొన్నా నాయకులు గుడ్డట్టి లక్ష్మారెడ్డి,వరికుప్పల ఆంజనేయులు, నెంట శీను, శివధనుషు, విజేందర్ రెడ్డి,అజహరుద్దీన్, సుధాకర్, హరిలాల్ నాయక్, తిరుపతి నాయక్,అనిల్ కుమార్,కాటిక రాములు, కొప్పు బాలయ్య, బండి కృష్ణయ్య, మహేష్,అరుణ్ కుమార్, చింటు,వంశీ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో రైతు తాళ్ళూరి సత్యం, పాడి గేదే, విద్యుత్ షాక్ తోమృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.. రైతు సత్యం తెలిపిన వివరాల మేరకు తన వ్యవసాయ క్షేత్రంలో మేతకు వెల్లిన పాడి గేదె, విద్యుత్ వైరు ప్రమాదశాతం క్రింద పడి ఉండడంతో విద్యుత్ వైరు తగిలి గేదె మృతి చెందినట్టు రైతు సత్యం తెలిపారు గేదె విలువ సుమారు 50వేల వరకు ఉంటుందని ప్రభుత్వ నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు..

# మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి సభ్యులు



రామకృష్ణాపూర్/జూన్ 21 (వుదయం ప్రతినిధి) ఇటీవల రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామిని ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి సభ్యులు శనివారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధిగా ఉంటూ ఎన్నో సమస్యలను పరిష్కరించడంలో భాగస్వాములు అవుతున్నామని ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. అలాగే పాత్రికేయుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆరంద స్వామి, ప్రధాన కార్యదర్శి ఈదునూరి సారంగరావు, కోశాధికారి బండ అమర్నాథ్ రెడ్డి, ముఖ్య సలహాదారులు కలువల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు పిలుమాళ్ళ గట్టయ్య, ఉపాధ్యక్షులు కొండ శ్రీనివాస్, నాంపల్లి గట్టయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగారపు గౌతమ్ కుమార్, ప్రచార కార్యదర్శి అరెల్లి గోపికృష్ణ ఉన్నారు.

# జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు.

**-కేక్ కట్ చేసి సంబరాలు చేపట్టిన మండల కాంగ్రెస్ నేతలు.**



కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృష్ణారావు పాటు పడుతున్నారన్నారు అదే విధంగా కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ పలు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరమాండ్ల సత్యనారాయణ గౌడ్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సురేష్ గౌడ్ ఎఎంసి వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు రాకేష్ రెడ్డి నవీన్ రెడ్డి జనార్ధన్ సర్కెళ్ళ నరేష్ మార్కెట్ డైరెక్టర్ దోడ బాపురెడ్డి ఎండీ అయ్యుబ్ వెంకన్న మహేష్ అశోక్ సైదు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**-32వ వార్డు మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ**



కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 32వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగింది అందులో భాగంగా శనివారం 32వ వార్డులో స్థానిక వార్డు ప్రజలు రజియా బేగం ఇల్లుటప్పు నవ్య లు ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మాజీ వార్డ్ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ విచ్చేసి భూమి పూజ చేపట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని నిర్మాణాలు ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు ఈ కార్యక్రమంలో జిందం లక్ష్మీనారాయణ తో పాటు వార్డు ఇంచార్జ్ వేణు ఇంజనీర్ హైమద్ స్థానిక వార్డు ప్రజలు రజియా బేగం ఇల్లుటప్పు తదితరులు పాల్గొన్నారు

# మార్కులతో పాటు సామాజిక స్పృహ పెంపొందించుకోవాలి

**-నైపుణ్యం సంకల్పబలంతో అన్ని విజయాలు**

నాగర్ కర్నూల్ జూన్ 21(వుదయం ప్రతినిధి) ప్రతి విద్యార్థి మార్కులను సాధించడంతోపాటు సమాజం పట్ల అవగాహన పెంపొందించుకునే పుస్తకాలను అధ్యయనం చేయడం అలవర్చుకొని సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మాజీ సిబిఐ అధికారి జేడీ లక్ష్మీనారాయణ నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి వందేమాతరం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి జె ఎస్ ఆర్ ఫౌండర్ చైర్మన్ జమ్ముల సతీష్ రెడ్డి డిఈఓ రమేష్ బాబు కోరారు శనివారం జిల్లా కేంద్రంలో పాలమూరు మట్టి మాణిక్యాల పేరుతో 2025 అవార్డులను జేఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు కార్యక్రమానికి ఫౌండర్ చైర్మన్ సతీష్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ మల్లురవి మాట్లాడుతూ సంకల్ప బలం నిర్ణయాల ప్రకారం ప్రణాళిక ప్రకారంగా విద్యను అభ్యసిస్తే అన్ని విజయాలు సాధించవచ్చు అని అన్నారు. మార్గదర్శకుల సలహాలు సూచనలను పాటిస్తూ అంకితభావంతో విద్యను అభ్యసించి గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఏర్పడిన తర్వాత పది సంవత్సరాలలో ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా నిర్వీజయానికి గురయ్యాయని ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి విద్యారంగానికి వేల కోట్ల నిధులను మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు రాబోయే రోజులలో పార్లమెంటు పరిధిలో డిజిటల్ తరగతులను ప్రారంభిస్తామని ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో విద్యారంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. నాలుగో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంతంలో విద్యను అభ్యసించే విధంగా ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయడం జరిగిందని సుమారు 25 ఎకరాలలో 200 కోట్లతో నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు శారీరకంగా దృఢంగా ఎదగాలని దీని ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆటపాటలతో పాటు సామాజిక పుస్తకాలను కూడా అధ్యయనం చేయాలని కోరారు. నేడు సమాజంలో సామాజిక స్పృహ కలిగిన అనేకమంది ఉద్యోగం రాకపోయినా అనేకమందికి ఉద్యోగాలు ఇస్తున్నారని గుర్తు చేశారు సమావేశంలో జమ్ముల సతీష్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు అనేక కార్యక్రమాలను తమ ఫౌండేషన్ ద్వారా నిర్వహించడంతోపాటు ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే విధంగా రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరిగిందని వివరించారు. పాలమూరు జిల్లా వెనుకబాటుకు నిరక్షరాస్యతే కారణమని అన్నారు డి ఈ ఓ రమేష్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల సమన్వయ కృషితో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని అన్నారు కార్యక్రమంలో పలువురు ప్రసంగించగా వివిధ ప్రభుత్వ పాఠశాలల మరియు కేజీబీవీ విద్యార్థులు అలరించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి

# మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసి శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల జూన్ 21 (వుదయం ప్రతినిధి) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం కార్మిక ఉ పాధి కల్పన గనుల శాఖ మంత్రిగా వివేక్ వెంకటస్వామి తన చాంబర్లో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు జగిత్యాల నియోజకవర్గ వివిధ హోదాల నాయకుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల జూన్ 21 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా నియమితులైన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో తనకు కేటాయించిన ఛాంబర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు మంత్రిని ఎమ్మెల్యేని గజమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం మాజీ కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం





లక్షెట్టిపేట, జూన్ 21 (వుదయం ప్రతినిధి): యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి అన్నారు. శనివారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో సీఐ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని విద్యార్థులకు సూచించారు. యోగ అనేది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయ పడుతుందన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు తో కలిసి యోగసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రోనాల్డ్ కిరణ్, ఎస్సై సురేష్, యోగా గురువు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల కొరకు రైతుల ధర్నా





జిన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పటాన్చెరు ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు బంధు నిధుల కోసం రైతుల ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, ముఖ్యఅతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో నాలుగు మండలాలకు సంబంధించి రెండు లక్షల ఎకరాలకు రైతుబంధును ప్రభుత్వం ఇవ్వగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. గత ఐదు రోజుల క్రితం రాష్ట్రంలో ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం అందులో పటాన్చెరు నియోజకవర్గంలో ఉన్న 27120 రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడంతో ఆందోళనకు గురైన రైతులు. రేవంత్ రెడ్డి గతంలో రెండు దాపాల రైతుబంధు ఇవ్వలేదు, ఇప్పుడు స్థానిక ఎన్నికలు వస్తున్నాయని కాబట్టి రైతుల ఓట్ల కోసం ఇప్పుడు రైతుబంధు ఇస్తున్నాడు. రైతులు చేసిన పాపం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏతులకు పోయి పదికి పదిహేను ఇస్తాను అని కోతలు కోసిన ఏతుల రాయుడు నేడు రైతు బందును ఎగగొట్టే ప్రయత్నం చేస్తున్నాడు ఆనాడు కెసిఆర్ హయాంలో రైతులకు వరి నాటు సమయంలో రైతుబంధును ఇస్తే నేడు ఓట్ల సమయంలో ఇచ్చే విధంగా రేవంత్ ప్రభుత్వం పాలన సాగుతుందన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ఎమ్మెల్యేల జీతాలను బందు చేసి రైతులకు సహాయం అందించిన ఘనత కెసిఆర్ దే అని గుర్తు చేశారు. నాడు రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తానన్న కోతల రేవంత్ రెడ్డి ఇంతవరకు దాని ఊసే లేదని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు చనిపోతే పది రోజుల్లో వారి కుటుంబానికి రైతు బీమా ద్వారా 10 లక్షల రూపాయలు అందించిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. దేవుళ్ళపై ఒట్టు పెట్టి మాట తప్పిన ఘనత రేవంతుదే అన్నారు. ఫీజు, రియంబర్స్మెంట్, కరెంటు కోతలు, తులం బంగారం, మహిళలకు 2500 రూపాయలు పింఛన్, వృద్ధులకు 4000 రూపాయలు పింఛన్, ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని కోతలే తప్ప చేసింది ఏమి లేదన్నారు. హైడ్రా పేరుతో రాష్ట్రంలో అలజడి సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నేలకుర్చిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆనాడు ప్రతి గ్రామానికి వైకుంఠధామాలు, పల్లె పకృతి వనాలు, గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లు ఇచ్చిన ఘనత కెసిఆర్ దే అని గుర్తు చేశారు. నేడు ఇచ్చిన ట్రాక్టర్లకు డీజిల్ పోయలేని పరిస్థితిలో గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయని దీనికి కారణం రేవంత్ అసమర్థ పాలన అన్నారు రేవంత్ రెడ్డి పాలనలో రైతు రాజ్యం లేదు రైతులను అరెస్ట్ చేస్తూ రౌడీల రాజ్యంగా కేడీల రాజ్యంగా తెలంగాణను మార్చాడంటూ ఫైర్ అయినా హరీష్ రావు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేశం గౌడ్, పఠాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి,జిన్నారం మండల్ మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, గుమ్మడిదల మండల్ సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, జిన్నారం మండల్ అధ్యక్షుడు రాజేష్, గుమ్మడిదల మండల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, తెల్లాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణా.

-కాంగ్రెస్ లోకల్ నాయకులతో ఖమ్మం జిల్లాకు ఇసుక రవాణా.



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ /( వుదయం ప్రతినిధి)డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో ఉన్న ఆకేరు నుండి అక్రమంగా ఇసుక రవాణా జోరుగా సాగుతుంది.. ఖమ్మం జిల్లాకు చెందిన ఇసుక ట్రాక్టర్లు ప్రతి రోజు అధికారుల నుండి ఎలాంటి పరిమీషన్ లేకుండా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు.. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక లేకుండా అక్రమార్కులు ఆకేరు నుండి ఇసుకను తోడేస్తున్నారని... అక్రమార్కులను అడ్డుకట్ట వేయకపోతే ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత ఏర్పడుతుందని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో డబ్బులు తీసుకున్నరన్నాది అవాస్తవం



బెల్లంపల్లి, జూన్21 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలం కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి కాంగ్రెస్ నాయకులు డబ్బులు వసూలు చేసినట్లు బిజెపి నాయకులు చేసిన ఆరోపణలలో నిజాం లేదని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు శనివారం తాండూర్ తహసిల్దార్ జ్యోస్నా, ఎంపిడిఓ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలాంటి సాక్షాదారాలు లేకుండా చేయడం మానుకోవాలని హితవుపలికారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన ఇంచార్జ్ మంత్రిగా ఇటీవల నియామకమైన తుమ్మల నాగేశ్వరరావుని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



జూన్ 21,(వుదయం ప్రతినిధి) వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల కలెక్టర్ చాంబర్ లో మున్సిపల్ కమిషనర్లతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలపై సంబంధిత శాఖల అధికారులతో పెండింగ్ కు గల కారణాలపై సమీక్షించి త్వరగా పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అధికంగా వస్తున్న అంశాల సంబంధిత దరఖాస్తులపై తీసుకున్న చర్యలతో నివేదిక అందించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపై వచ్చే దరఖాస్తులపై సంబంధిత అధికారుల సమన్వయంతో తక్షణమే చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచిత ఇసుక సరఫరా, పారిశుద్ధ్యం, అనుమతి లేని నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, వన మహోత్సవం అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీధి దీపాలు, కూడళ్లలో విద్యుత్ దీపాల నిర్వహణపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శివాజీ, ఇతర మున్సిపాలిటీల కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారిచే జారీ చేయనైనది

# నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలి

నూనె కుమార్



న్యూస్ కొండపాక జూన్ 21 (వుదయం ప్రతినిధి):మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులు పోతుగంటి బాలయ్య 60000, పాశం విజయ 21000, దయ్యాల రేణుక 10000, గొడుగు నరసయ్య లకు 5500 రూపాయల చెక్కులను శనివారం రోజు మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, గోనె శ్రీనివాస్ లతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల వారు ఏదైనా అనారోగ్య బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నట్లయితే డిశ్చార్జ్ అనంతరం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందే అవకాశం ఉన్నదని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ చెక్కులు మంజూరు కావడానికి సహకరించిన మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి లకుప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎర్రబోయిన కనకయ్య, ఎండి. మగ్దుమ్, బస్వరాజు నవీన్ చంద్, పిండి పవన్, గిరాయపల్లి యాదగిరి, బొల్లారం ప్రశాంత్, పాశం రవీందర్, గుర్రాల రాజు, మెరుగు శివకుమార్, బాకి నవీన్, శ్రీకాంత్ ముదిరాజ్, కృష్ణమూర్తి నేత, తిరుపతి సాయి కిరణ్ ముదిరాజ్, మోత్కు హరీష్ ముదిరాజ్, గాదగోని రాకేష్ గౌడ్, ఆరేళ్ల అఖిల్ గౌడ్, నీరటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# యోగ ప్రతి ఒక్క వ్యక్తి జీవనశైలిలో ఒక భాగం.

-ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్





శేర్లింగంపల్లి: శనివారం ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో కొత్తగూడ లోని న్యూ బ్లూమ్ హై స్కూల్ నందు యోగ సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగా గురువు రామారావు తో కలిసి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిపోయిన రామస్వామి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగ ఒక అంతర్భాగమని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లల్లో యోగా సాధన చేస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఆయన సూచించారు. నిత్యం మనిషి శారీరకంగా, మానసికంగా ఎంతో ఒత్తిడికి లోనవుతున్నాడని దాని నుంచి ఉపశమనం పొందాలంటే యోగా ఒక్కటే సాధనమని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు బాల్యం నుంచే యోగాలో శిక్షణ ఇప్పించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. ఈ యోగ భారతదేశంలో ఒక మణిపూసని ప్రపంచం మొత్తం భారతదేశ వైపు చూస్తూ యోగాసనాలతో ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకుంటున్నారని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆహార నియమాలు పాటిస్తూ రోజుకి ఒక గంట పాటు యోగ సాధన చేస్తే ఆరోగ్యం బాగుండటమే కాకుండా, హాస్పటల్లోకి వెళ్ళనవసరం లేదని ఆయన తెలిపారు. ముఖ్యంగా యోగాలో యోగాసనాలు, ప్రాణాయామం, మెడిటేషన్, శరీరానికి ఎంతో అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కిరణ్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పట్టని పచ్చి అవకాశవాద రాజకీయ నాయకుడు అరికెపూడి గాంధీ తక్షణం రాజీనామా చేయాలి.

-భారతీయ జనతా పార్టీ నాయకుడు రవికుమార్ యాదవ్




శేర్లింగంపల్లి: జూన్ 21 (వుదయం ప్రతినిధి) ఊసరవెల్లి రంగులు మార్చినట్టు పార్టీలు మార్చడమే తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోని శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకుడు రవికుమార్ యాదవ్ అన్నారు. శనివారం హాఫీజ్పేట్ నుండి చందానగర్ మంజీరా పైప్ లైన్ రోడ్లో నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి మంజీరా పైపులైను రోడ్డు నరకానికి న కళ్ళుగా మారాయని ఆయన అన్నారు. నిత్యం వేలాదిమంది ఉద్యోగ నిమిత్తం గాని, వ్యాపార నిమిత్తంగా గాని విపరీతంగా రద్దీగా ఉండే ఈ రహదారి కనీసం నడవటానికి కూడా వీలు లేకుండా పోయిందని ఆయన వాపోయారు. స్థానిక శాసనసభ్యులు అరికపూడి గాంధీ దృష్టికి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ఆయన దృష్టికి తీసుకువచ్చిన నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉంటున్నారే గాని ప్రజల సమస్యలు అస్సలు పట్టించుకోవటం లేదని ఆయన తెలిపారు. నిత్యం నరకయాతన పడుతూ వేలాదిమంది వాహనదారులు అష్ట కష్టాలు పడుతున్నారని, రోడ్డు అభివృద్ధికి ప్రభుత్వం అసలు కృషి చేయటం లేదని ఆయన తెలిపారు. స్థానిక కార్పొరేటర్లు ప్రజా సమస్యల పట్ల దృష్టి మరణించకుండా వాళ్ల స్వప్రయోజనవే పరమావధిగా రాజకీయాలు చేస్తున్నారని ఆయన దూయబెట్టారు. స్కూల్ పిల్లలు బస్సులలో వివిధ వాహనాలలో ప్రయాణం చేస్తూ నరకయాతన అనుభవిస్తున్న పాలకులు పట్టించుకోవటం లేదని ఆయన అన్నారు. మహిళలు, వృద్ధులు ఈ దారి గుండా ప్రయాణం చేయటం నరకప్రాయం అని భావిస్తున్నారు. ఈ సమస్యలన్నిటిపై ఆఫీస్ పెట్ నుంచి చందానగర్ మున్సిపల్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రజావసరాలు గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. రోడ్ల పనులు కోసం నిధులు సంవత్సరం క్రితం మంజూరైనప్పటికీ వేసవికాలం మొత్తం అధికారులు, నాయకులు నిద్రావస్థలు ఉన్నారని ఆయన తెలిపారు. ఇప్పుడే ఈ రోడ్డు ఇంత దుస్థితి గా ఉంటే రానున్న వానా కాలంలో నరకప్రాయం అవటం తధ్యమని ఆయన అన్నారు. ఈ సమస్య పరిష్కరించే వరకు భారతీయ జనతా పార్టీ అవిశ్రాంత పోరాటం చేస్తుందని మా నిరసనలతో ప్రభుత్వం కళ్లు తెరిపిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోయిని రమేష్ యాదవ్, అనూష రాఘవేంద్రరావు, రవీందర్రావు, మనీ భూషణ్, జితేంద్ర, రమణయ్య, శ్రీనివాసు, గణేష్, సత్యనారాయణ రాజు, రామరాజు, కేశవులు, నర్సింగ్ యాదవ్, సింధూ రెడ్డి, పద్మ, వినయ్ ,మాణిక్, లక్ష్మణ్, సురేష్ ,రవి ,అశోక్, ప్రుద్వి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.